క్లుప్తంగా

18న కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 18న వరంగల్‌కు చెందిన మాక్సీ విజన్ శరత్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దండా శ్యాంసుందర్ రెడ్డి, సుధగాని నాగేశ్వర రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు, జర్నలిస్టులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్‌కె.ఫాతిమా, గణేష్, చరణ్‌లు 15సంవత్సరాలలోపు విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.మల్లేష్ తెలిపారు. ఈ నెల 18, 19 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉద్యమకారుల అరెస్టు తగదు

అర్వపల్లి : ఖమ్మంలో జరిగే దీక్షకు వెళ్లిన ఉద్యమకారులను శనివారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం తగదని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమసంఘం నియోజకవర్గ కన్వీనర్ దిర్శనపు కృష్ణమూర్తి అన్నారు. శనివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని కోరారు.

డీఈఈగా సునీత

అర్వపల్లి : నీటిపారుదల శాఖ నాగారం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ)గా సునీత నియమితులయ్యారు. ఇక్కడ డీఈఈగా పనిచేసిన పిచ్చయ్య నల్లగొండకు బదిలీపై వెళ్లారు. నాగారం సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాలు ఉంటాయి.

కాలువ గండి పూడ్చివేత



గండి పూడ్చిన ప్రదేశం

అర్వపల్లి : భారీ వర్షాలకు జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి శివారులో ఎస్సారెస్పీ 71 డీబీఎం కాలువకు ఇటీవల గండి పడింది. ఈ గండి పెద్ద గోతిలా ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అయితే గోదావరి జలాలు విడుదల చేస్తే కాలువ కొట్టుకుపోయే పరిస్థితి ఉండటంతో నీటిపారుదల శాఖ మండల అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మతు చేపట్టారు. గండిలో మట్టిపోసి పూడ్చించారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి ఎమ్మెల్యే సామేల్ రూ.5లక్షల వ్యయంతో హైమాస్ట్ లైట్లను మంజూరు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో, సంత జరిగే ప్రదేశంలో, బౌద్ధ మ్యూజియం పక్కన హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, నాయకులు నాతి వీరమల్లుగౌడ్, ఎర్ర యాదగిరి, పానుగంటి నరసింహారెడ్డి, ఆలకుంట్ల బాలకృష్ణ, జంపాల రవి, లక్ష్మీకాంత్, అవిలయ్య, రావుల సత్తయ్య, బత్తుల కరుణాకర్, శేఖర్ రెడ్డి, నాతి వెంకన్న, మందుల వెంకన్న, యాట భాస్కర్, చుక్క మల్లేష్, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, కొమిరెల్లి, శ్రీను పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని బతుకమ్మ కుంట వద్ద తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. సుమారు రూ.1.30 లక్షల ఖర్చుతో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైరబోయిన మహరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, అలువాల వెంకటస్వామి, మామిడి శ్రీను, అనిల్, దాసరి శ్రీను, ఎల్. సుధాకర్, మామిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మద్దిరాల : టూవీలర్ అసోసియేషన్ మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. టూవీలర్ అసోసియేషన్ మద్దిరాలల మండల అధ్యక్షుడిగా భూపతి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా తాళ్లపెల్లి మహేందర్, కోశాధికారిగా దేవులపల్లి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్‌లు బెజ్జంకి లింగారెడ్డి, జనార్దన్, సందీప్ పాల్గొన్నారు.

మళ్లీ వర్షం.. ఇబ్బందుల్లో జనం



సూర్యాపేట పట్టణంలోని ఆర్కే గార్డెన్‌లో ఓ ఇంటిలోకి చేరిన వర్షపు నీరు



సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని ఆర్కే గార్డెన్‌లో ఇళ్ల మధ్య నిలిచిన నీళ్లు

- శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- అలుగుపోస్తున్న చెరువులు, కుంటలు

ఆత్మకూర్ (ఎస్) : గత మూడు రోజులుగా మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో గంపల కరుణాకర్‌కు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దండు మైసమ్మ సమీపాన ప్రధాన రహదారిపై వరద పోటెత్తడంతో రోడ్డుకు మధ్యలో గండి పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వరద ఎక్కువ కావడంతోపాటు రోడ్డు సైడ్లు కొట్టుకుపోయింది.

తిరుమలగిరి : గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు తిరుమలగిరి మండలంలోని 90 శాతం చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి.

అర్వపల్లి ఆగమాగం

అర్వపల్లి : 15 రోజుల వ్యవధిలోనే 3 సార్లు భారీ వర్షం రావడంతో అర్వపల్లి ఆగమాగమవుతోంది. శుక్రవారం రాత్రంతా కురిసిన భారీ వర్షానికి స్థానిక కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ మరోమారు జలమయం అయ్యాయి. సూర్యాపేట రోడ్డులోని ఇళ్ల నీట మునిగాయి. సంత నుంచి కుంటకు నీళ్లు వెళ్లడానికి దారి లేక సంత ఆవరణ చెరువులా మారింది. కేజీబీవీ నుంచి సంత మీదుగా నీళ్లు కుంటకు వెళ్లేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఇప్పటికే ఆదేశించారు. కానీ నీళ్లు వెళ్లేలా ఇంతవరకు అధికారులు ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు. ఇప్పటికైనా అధికారులు అర్వపల్లి జలమయం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మద్దిరాల : గత మూడురోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని రెడ్డిగూడెం, కుంటపల్లి, మద్దిరాల చెరువులు అలుగుపోస్తున్నాయి. ఇంకా వర్షాలు తగ్గలేదని, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు చెరువుల వద్దకు వెళ్లవద్దని ఎస్ఐ ఎం.వీరన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పిడుగు పడి దెబ్బతిన్న పత్తి పంట

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పిడుగు పడటంతో రైతు పసుపులేటి అనంతరెడ్డికి చెందిన పత్తి చేనుకు నష్టం వాటిల్లింది. 30 గుంటల వరకు పత్తి చేను మాడి పోయిందని రైతు తెలిపారు.



తిరుమలగిరి : మాలిపురం చెరువు అలుగు..



జలమయమైన అర్వపల్లి కేజీబీవీ



ఆత్మకూర్ (ఎస్) : వాగు దాటేందుకు ఇబ్బంది పడుతున్న వాహనదారులు



తిరుమలగిరి : అలుగుపోస్తున్న గుండెపురి చెరువు



మద్దిరాల : అలుగుపోస్తున్న రెడ్డిగూడెం చెరువు



తిరుమలగిరి : తొండ గ్రామంలోని చెరువు



చెరువులా మారిన అర్వపల్లి సంత ఆవరణ

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తుంగతుర్తి : వర్షాలతో తుంగతుర్తి నియోజకవర్గంలోని గ్రామాలలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షాల కారణంగా పంటలు నీట మునిగాయని, పొలాలలో ఇసుక మేటలు వేశాయని తెలిపారు. నష్టపోయిన పొలాలను గుర్తించి పరిహారం చెల్లించాలని అన్నారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించి రవాణా సౌకర్యం పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వేర్పుల లక్ష్మయ్య, నాయకులు కమటం బుచ్చాలు, కమటం బాబు, ముజ్జిగ వెంకటేష్, నల్లగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : భారీ వర్షానికి జాజిరెడ్డిగూడెంలో 50ఎకరాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ శనివారం తహసీల్దార్ శ్రీకాంత్‌తోపాటు వివిధ శాఖల అధికారులకు పలువురు రైతులు వినతిపత్రాలు అందజేశారు. భారీ వర్షానికి వరి పంటలు కొట్టుకుపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బింగి కృష్ణమూర్తి, చింత నర్సయ్య, నోముల వీరయ్య, బాబూరావు, లింగయ్య, కృష్ణ, ఇస్తారి, పిచ్చయ్య, యాదయ్య, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతు చేయించాలి

నూతనకల్ : వరదల వల్ల ధ్వంసమైన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షాలకు పంటలు మునగడంతోపాటు రహదారులు, కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు మూరగుండ్ల మధు, సైదులు, శ్రీను, రవి, వెంకన్న పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన



నాగారంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్

నాగారం : యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాగారం సీఐ నాగేశ్వర్‌రావు అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై శనివారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు వినియోగిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లాకు చెందిన సామాజిక ఉద్యమకారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆర్.ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. విచిత్ర వేషధారణతో యువతకు, ప్రజలకు డ్రగ్స్ నివారణపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, పోలీసు సిబ్బంది యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్‌లైట్ల వెలుతురులో అంత్యక్రియలు



మొబైల్‌లైట్ల వెలుతురులో అంత్యక్రియలు జరుపుతున్న ప్రజలు

మద్దిరాల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠధామాల్లో నిర్వహణ కరువైంది. కుక్కడంలో శనివారం రాత్రి అంత్యక్రియలు నిర్వహిస్తుండగా వెలుతురు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. మొబైల్ లైట్లతో వెలుతురు పెట్టి అంత్యక్రియలు పూర్తిచేశారు. వైకుంఠధామాల్లో లైట్లు ఏర్పాటు చేసి, వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఫణిగిరిలో ఉచిత వైద్యశిబిరం

నాగారం : ఫణిగిరి గ్రామంలో మేరీమాత హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పల్లె దవాఖాన డాక్టర్ హర్షవర్ధన్ ప్రజ లకు ఉచితంగా షుగర్, బీపీ, ఈసీజీ, రక్త పరీక్షలు జరిపారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, మేరీమాత ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సేన ఉపాధ్యక్షుడిగా కొమ్ము ఆంజనేయులు

తుంగతుర్తి : మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఆంజనేయులు టీపీసీసీ సాంస్కృతిక సేనా మండల ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షుడు ఎర్ర అనుదీప్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము ఆంజనేయులు మాట్లాడారు. కళాకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురాములు, మండల అధ్యక్షుడు కొమ్ము అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

పెన్‌పహాడ్ : సూర్యాపేట పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన నలుగురు వ్యక్తులు పెన్‌పహాడ్ మండలం జానారెడ్డినగర్‌లోని ఓ వెంచర్‌లో శనివారం పేకాట ఆడుతుండగా.. పక్కా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు. వారి నుంచి రూ.6345 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గొడుగుల పంపిణీ

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో చిరు వ్యాపారులకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండాల మురళీధర్, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కోశాధికారి సుందర్, సభ్యులు కాకి వెంకట్‌రెడ్డి, రామచంద్రం గౌడ్, పద్మారెడ్డి, ఐతె శ్రీనివాస్, ఇమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాస ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : శ్రావణమాస శనివారం సందర్భంగా అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్రనామార్చన, అభిషేకాలు, విశేష పూజలు, భజనలు జరిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చారి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, రామకృష్ణచక్రవర్తి, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



పెన్‌పహాడ్ : లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందజేస్తున్న జగదీష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, డీఎస్పీ ప్రసన్నకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ జానయ్య, ఎస్టీ సంక్షేమ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డీఎస్‌ఓ మోహన్‌బాబు, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, డీఈ జబ్బార్ అహ్మద్, హౌసింగ్ ఏఈ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అడ్డి కేశవులు, ఆర్ఐలు రంజిత్‌రెడ్డి, అజీజా, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా భవనం

- కురుస్తున్న మార్కెట్ కార్యాలయం స్లాబు



కురుస్తున్న భవనం స్లాబు

తిరుమలగిరి : వర్షాలకు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం స్లాబు కురుస్తోంది. కొద్దిపాటి వర్షానికే స్లాబ్ అంతా నిమ్ము వచ్చి పెచ్చులూడుతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కార్యాలయ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. భవనం నిర్మించి 30 సంవత్సరాలకు పైగా కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతోంది.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



సూర్యాపేట : పిల్లలమర్రిలో ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న గ్రామస్తులు

సూర్యాపేట : శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న గోసమేత శ్రీకృష్ణ విగ్రహానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు రెంటాల సతీష్ శర్మ మంత్రోచ్ఛరణతో స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. గోశాలలో గోపూజ చేశారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ కోశాధికారి బచ్చు శ్రీనివాస్, సభ్యులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, మానసాని రామ్మూర్తి, నరేందర్ నాయుడు, రంగు ముత్యంరాజు, కోటి శర్మ, వెంకన్న పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో..

పిల్లలమర్రిలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను నామేశ్వరస్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మామిడి తోరణాలు కట్టిన అనంతరం ఉత్సవ విగ్రహాలను వేడుకలు జరిగే ప్రదేశం వద్దకు తీసుకెళ్లారు. యాదవ కులస్తులు సంప్రదాయ నృత్యాలు చేస్తూ సామూహికంగా ఉట్టి కొట్టి సందడి చేశారు. అనంతరం గారాల దట్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, యాదవ కుల పెద్దలు జక్కలి భిక్షం, కోడి నాగరాజు పాల్గొన్నారు.



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న అంగన్‌వాడీ చిన్నారులు

నాగారం : మండలంలోని వివిధ గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నాగారం, నాగారంబంగ్లా, పసునూర్, పస్తాల, డి.కొత్తపల్లి, ఫణిగిరి, వర్ధమానుకోట, ఈటూరు తదితర గ్రామాల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. అలాగే ఆయా గ్రామాల్లో సాయంత్రం వేళ ఉట్లు కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు.

వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలన



సూర్యాపేట అర్బన్ : లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్ హనుమంత రెడ్డి



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలో వరద నీరు చేరిన లోతట్టు ప్రాంతాలను శనివారం మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి పరిశీలించారు. పిల్లలమర్రి చెరువు, సద్దల చెరువు అలుగు నుంచి భారీ స్థాయిలో వరద నీరు వచ్చి పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వెనుక ప్రాంతాలు, ప్రియాంక కాలనీ, ఆర్కే గార్డెన్ లోతట్టు ప్రాంతాల్లో చేరుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరకుండా, ఇళ్ల ముందు నీరు నిలువకుండా నీళ్లు సాఫీగా వెళ్లేందుకు పనులు చేయించారు. కాలువలలో అడ్డుపడిన చెత్తను తీయించారు. కమిషనర్ వెంట మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జవాన్లు పోతుగంటి వేణు, అక్బర్, చిలివెరు శబరి తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో శుక్రవారం రాత్రంతా మరోసారి భారీ వర్షం కురిసింది. ఈ సందర్భంగా శనివారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంతోపాటు వివిధ గ్రామాలను తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ సందర్శించారు. జాజిరెడ్డిగూడెంలో వంగూరి సైదమ్మ ఇల్లు వర్షానికి నాని పాక్షికంగా దెబ్బతినడంతో పరిశీలించారు. అలాగే అలుగుపోస్తున్న తీగలచెరువును పరిశీలించారు. గ్రామాల్లో వర్షానికి ఎలాంటి నష్టం వాటిల్లినా ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నూతనకల్ : నివాళులర్పిస్తున్న జగదీష్‌రెడ్డి



తుంగతుర్తి : నివాళులర్పిస్తున్న గాదరి కిషోర్

నూతనకల్ : గుండ్లసింగారం గ్రామానికి చెందిన కట్టా సత్తిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, బత్తుల విజయ్, పంతం యాకయ్య, బత్తుల విద్యాసాగర్, గాంధీ, గడ్డం యాదగిరి, జటంగి కృష్ణ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఇటీవల తడకమల్ల రామచంద్రమ్మ, ఎనగందుల జనార్దన్ అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రజాక్, గుండగాని రాములు గౌడ్, తడకమల్ల రవికుమార్, గోపగాని శ్రీనివాస్, తడకమల్ల సైదులు, ఉప్పుల నాగమల్లు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు వెలుగు.. బీఆర్ అంబేద్కర్



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఐ

పెన్‌పహాడ్ : సమాజంలో అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్ అని ఎస్ఐ గోపికృష్ణ అన్నారు. శనివారం మహ్మదాపురంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మోతె మండల ఎంఈఓ కొండేటి గోపాల్‌రావు, మామిడి గోపి, కొండేటి పవన్, కిన్నెర గోపి, కొండేటి సుధాకర్, నెమ్మాది వీరబాబు, ఉపేందర్, ఉప్పలయ్య, భూక్య సందీప్‌రాథోడ్, నాగయ్య, నగేష్ పాల్గొన్నారు.